# రాష్ట్రీయ కృషి వికాస్ యోజన – రఫ్తార్

# రాష్ట్రీయ కృషి వికాస్ యోజన- రఫ్తార్

'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన' భారత ప్రభుత్వం సహాయంతో వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి కొరకు ఏర్పాటు చేయబడిన కేంద్ర ప్రయోజిత పథకం. ఈ పథకంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వాటా 60:40 నిష్పత్తిలో ఉంటుంది.

భారత ప్రభుత్వము ఆర్.కె.వి.వై పథకమును 2018-19 నుంచి ఆర్.కె.వి.వై రఫ్తార్‌గా మార్పుచేసింది.

## ప్రధాన లక్ష్యాలు

1. పంట కోత ముందు, పంట కోత అనంతరం అవసరమైన మౌళిక సదుపాయాలను బలోపేతం చేయుట
2. ప్రణాళిక అమలు ప్రక్రియలో రాష్ట్రాలకు స్వేచ్ఛను మరియు స్వయం ప్రతిపత్తినిచ్చుట
3. విలువ ఆధారితకు ప్రాముఖ్యతనిచ్చి రైతుల ఆదాయంను వృద్ధి చేయుట
4. రైతులకు అదనపు ఆదాయాన్నిచ్చు పుట్టగొడుగుల పెంపకం, తేనేటీగల పెంపకం, పూలతోటల పెంపకంను ప్రోత్సహించుట.
5. జాతీయ అవసరాలకు అనుగుణంగా ఉప పథకాల అమలు.

## నిధుల వినియోగం

**ఎ) సాధారణ ఆర్.కె.వి.వై. రఫ్తార్ ---** వార్షిక వ్యయంలో 70 శాతం

- మౌళిక వసతులు కల్పన : 70 శాతంలో 50 శాతం (పంట కోత ముందు 20 శాతం, పంట కోత అనంతరం 30 శాతం)
- విలువ ఆధారిత కార్యక్రమాలు : 70 శాతంలో 30 శాతం
- ఫ్లెక్సీ నిధులు : 70 శాతంలో 20 శాతం

**బి) ప్రత్యేక ఉప పథకాలు : వార్షిక వ్యయంలో 20 శాతం**

**సి) వినూత్న మరియు వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధి పథకాలు:** వార్షిక వ్యయంలో 10 శాతం

## ఈ పథకం అమలు పరుచు శాఖలు

వ్యవసాయ శాఖ, వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఉద్యాన శాఖ, ఉద్యాన విశ్వ విద్యాలయం, పశుసంవర్ధకశాఖ, పశు వైద్యవిశ్వ విద్యాలయం, మత్స్యశాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ, పట్టుపరిశ్రమ, ఎ.పి. రాష్ట్ర విత్తన ధృవీకరణ సంస్థ.

## అమలు పరుచు విధానం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన మరియు వ్యవసాయ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మెంబరు కార్యదర్శిగా ప్రభుత్వం వివిధ శాఖల ప్రాజెక్టులను పరిశీలించి మంజూరు మరియు పర్యవేక్షణ నిమిత్తం రాష్ట్ర స్థాయి మంజూరు కమిటిని ఏర్పాటు చేయడమైనది. రాష్ట్ర వ్యవసాయ శాఖ ఈ పథకమునకు నోడల్ డిపార్టుమెంట్‌గా వుంది.

## 2017-18 సం॥ నందు ఆర్థిక ఫలితాల నిర్వహణ

భారత ప్రభుత్వ సాధారణ ఆర్.కె.వి.వై అమలు నిమిత్తం రూ. 344.18 కోట్లు కేటాయించింది. దీనితో పాటు సబ్ స్కీమ్ పంట మార్పిడి పథకం అమలు కొరకు రూ. 3.50 కోట్లు మరియు అదనపు పశుగ్రాస అభివృద్ధి పథకమునకు రూ. 2.13 కోట్లు కేటాయించింది.

| | | |
|---|---|---|
| **సాధారణ ఆర్.కె.వి.వై** | : | **రూ. 344.18 కోట్లు** |
| **సబ్ స్కీమ్** | : | **రూ. 5.63 కోట్లు** |
| **మొత్తం** | : | **రూ. 349.81 కోట్లు** |

2017-18సం॥ నందు **సాధారణ ఆర్.కె.వి.వైకు** కేటాయించిన మొత్తం రూ. **344.18** కోట్లు విడుదల చేయడమైనది. వివిధ శాఖలు ఇంత వరకు రూ. 172.09 కోట్లు ఖర్చు చేసారు. రెండవ విడత నిధులు సంవత్సరాంతానికి అనగా మార్చి నెలా ఖరుకు విడుదల కాబడినది. సబ్ స్కీమ్‌కి సంబంధించి నిధులు 2018-19 సంవత్సరంలో విడుదల అవుతాయి.

## 2018-19 సం॥నకు కార్యాచరణ ప్రణాళిక

భారత ప్రభుత్వం 2018-19 సం॥నకు సంబంధించి ఆర్.కె.వి.వై-రఫ్తార్ అమలు నిమిత్తం రూ.325.07 కోట్లు (కేంద్రం రూ.195.04 కోట్లు+ రాష్ట్రం రూ. 130.03 కోట్లు) కేటాయింపు చేసింది. వివిధ శాఖల నుంచి ఆర్.కె.వి.వై-రఫ్తార్ అమలు నిమిత్తం రూ.325.07 కోట్లకు ప్రతిపాదనలు వచ్చినవి.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన, రాష్ట్ర స్థాయి మంజూరు కమిటి సమావేశం నిర్వహించి వివిధ శాఖలకు అంతిమ కేటాయింపులు చేస్తుంది.

| వ.సం. | శాఖలు | ప్రాజెక్ట్ సంఖ్య | ప్రతిపాదించిన వ్యయం (కోట్లలో) |
|---|---|---|---|
| 1. | వ్యవసాయ శాఖ | 3 | 128.32 |
| 2. | వ్యవసాయ విశ్వ విద్యాలయం | 12 | 18.31 |
| 3. | ఉద్యాన శాఖ | 3 | 40.40 |
| 4. | ఉద్యాన విశ్వ విద్యాలయం | 7 | 7.80 |
| 5. | పట్టుపరిశ్రమ | 3 | 8.35 |
| 6. | పశు సంవర్ధక శాఖ | 9 | 51.65 |
| 7. | పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ | 12 | 18.38 |
| 8. | పశు వైద్య విశ్వవిద్యాలయం | 3 | 9.34 |
| 9. | మత్స్య శాఖ | 6 | 20.21 |
| 10. | ఎ.పి. విత్తన ధృవీకరణ సంస్థ | 1 | 3.15 |
| 11. | ఎ.పి. విత్తనాభివృద్ధి సంస్థ | 1 | 19.15 |
| | **మొత్తం** | **60** | **325.07** |

## వ్యవసాయ శాఖ ప్రతిపాదించిన ప్రాజెక్టులు

| క్ర.సం. | ప్రాజెక్ట్ పేరు | యూనిట్ | భౌతిక | ఆర్థిక (రూ. కోట్లలో) |
|---|---|---|---|---|
| 1. | ఎలుకల నిర్మూలన కార్యక్రమము | లక్ష హె॥ | 14.48 | 1.79 |
| 2. | వ్యవసాయ పనిముట్ల పంపిణీ | సంఖ్య | 938 | 60.52 |
| 3. | పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం | క్లస్టర్స్ | 131 | 63.61 |
| | పరిపాలన ఖర్చులు | | | 2.40 |
| | **మొత్తం** | | | **128.32** |